సంక్షేమం, అభివృద్ధిలో ఆదర్శంగా రాష్ట్రం

- రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు



రామాపురం: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



రాజంపేట: లబ్ధిదారులకు పథకాలను వివరిస్తున్న ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి

రామాపురం : సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని సీఎం జగన్ ఆదర్శంగా నిలిపారని వైఎస్సార్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నల్లగుట్టపల్లెలో నిర్వహించిన ఏపీకు సీఎం జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై సచివాలయ పరిధిలో వివిధ పథకాల ద్వారా జరిగిన అభివృద్ధిని తెలిపే బోర్డును ప్రారంభించారు. ఏఏ పథకం ద్వారా ఎంత మేలు జరిగిందో ప్రజలకు వివరిస్తూ డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ. 33.95కోట్లు ప్రజలకు అందిందన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల దీవెనలతో తాను ఎమ్మెల్యే వచ్చినప్పుడు నుండి రాయచోటిలో అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణం ఉండేలా చేస్తున్నామన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు చెప్పింది చేయలేదని, ఇప్పుడు అధికారంలోకి వస్తే అన్నీ చేస్తామని చెబుతుంటే ప్రజలు ఎవరూ నమ్మడం లేదన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడికోట జనార్దన్‌రెడ్డి, జెడ్పీటీసీ మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్లపు విశ్వనాథరెడ్డి, సర్పంచ్ నాగభూషన్‌రెడ్డి, సూరం వెంకటసుబ్బారెడ్డి, ఆంజనేయులు, వైఎంపీపీలు రవిశంకర్‌రెడ్డి, బాబు, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లె : నాలుగున్నరేళ్లల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి ఇంటికీ ఆర్థిక భరోసా ఇచ్చిందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని దుద్యాల పంచాయతీలో మండల జేసీఎస్ కన్వీనర్ వి.వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో జగనే రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాభివృద్ధికి దాదాపు రూ. 30 కోట్ల ప్రభుత్వం వెచ్చిందన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు.

రైల్వేకోడూరు : వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఉప సర్పంచ్ తోట శివసాయి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని సచివాలయం – 3 లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపినందుకే రాష్ట్రానికి సీఎం జగన్ అవసరమని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుధాకర్‌రాజు, శివయ్య, సీహెచ్ రమేష్, ముజీబ్, గునిశెట్టి రమేష్, సుబ్రమణ్యం, సుబ్బయ్య, బండారు మల్లికార్జున, ఈఓపీఆర్డీ నాగార్జున, మహేష్‌రెడ్డి, కొప్పల శంకరయ్య, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

చిట్వేలి : పేదలు ఆర్థికంగా ఎదిగినప్పుడే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నమ్మకమని మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిట్వేలి గ్రామ పంచాయతీలో జగనే మళ్లీ ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా, ప్రజలకు మంచి జరగాలన్నా మరలా జగనన్నే ముఖ్యమంత్రి కావాలని ప్రజలకు వివరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అలాగే వాలంటీర్లకు బ్యాగ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి, మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, బి.రమణారెడ్డి, ఎంపీటీసీలు ఎస్.భాస్కర్ రెడ్డి, సర్పంచ్ ఈశ్వరయ్య, వలంటీర్లు పాల్గొన్నారు.

నందలూరు (రాజంపేట) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సచివాలయం – 1లో ప్రతి గడప గడపకు వెళ్లి లబ్ధిదారులతో ఆంధ్రప్రదేశ్‌కు మన ముఖ్యమంత్రి జగన్ మళ్లీ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సయ్యద్ అమీర్, అన్నం నాగేంద్ర, కరీముల్లాఖాన్, సర్పంచ్ సూర్యనారాయణ, పల్లె మాధవి, గడికోట సుబ్బారెడ్డి, ఆర్ముగం విశ్వనాథ్, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, ఆకేపాటి రమేష్ రెడ్డి, రాణి తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట : ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమాభివృద్ధి దేశానికి మార్గ నిర్దేశనంగా నిలుస్తోందని రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం పరిధిలోని మంటపంపల్లి గ్రామ సచివాలయంలో నిర్వహించిన రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. అలాగే మంటపంపల్లి గ్రామ సచివాలయం సమీపంలోనే వైఎస్సార్‌సీపీ జెండాను వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి ఎగురవేశారు.

సిద్దవటం : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలని వైఎస్ఆర్‌సీపీ సిద్దవటం మండల ఇన్‌చార్జి మేడా మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాధవరం – 2 గ్రామ సచివాలయంలో గురువారం సాయంత్రం సర్పంచ్ జానకిరామయ్య అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం జరిగింది. సంక్షేమ పథకాల అమలు బోర్డును నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలని అన్నారు. కార్యక్రమంలో నీలకంఠారెడ్డి, క్రిష్ణ చైతన్య, ఎంపీటీసీలు లక్ష్మిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఏకుల రాజేశ్వరిరెడ్డి, మేకపాటి సుబ్బారెడ్డి, కె.వి. సుబ్బయ్య, గాలి ఓబులయ్య, పార్టీ నాయకులు నరసింహారెడ్డి, ఎం.వి. సుబ్బారెడ్డి, శివారెడ్డి, లక్ష్మిరెడ్డి, ఓబులనరసయ్యలు పాల్గొన్నారు.

గాలివీడు : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామని మండల వైస్ ఎంపీపీ మిట్టపల్లె యదుభూషన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ – 2 గాలి శ్రీనివాసులు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం మండలంలోని గోరాన్‌చెరువు గ్రామంలో నిర్వహించి దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరంచారు. కార్యక్రమంలో సర్పంచ్ దీప్తి వెంకటాద్రి, మాజీ ఎంపీటీసీ చిన్నారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జేఏసీ కన్వీనర్ వెంకటరెడ్డి, బీసీ నాయకులు గోపాల్, వైస్ సర్పంచ్ పి.అంజలి తదితరులు పాల్గొన్నారు.

చిన్నమండెంలో..

చిన్నమండెం : మండల పరిధిలోని టి.చాకిబండ గ్రామ సచివాలయంలో గురువారం ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పథకాల బోర్డు పార్టీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రత్నమ్మ, మాజీ ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఒంటిమిట్ట: సంక్షేమ ఫ్లెక్సీ ఆవిష్కరణలో నాయకులు



చిట్వేలి: వలంటీర్లకు కిట్‌ను ఇస్తున్న నాయకులు



చిన్నమండెం: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



రైల్వేకోడూరు అర్బన్: జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు



సంబేపల్లె మండలంలో..

క్లుప్తంగా

27 నుంచి కులగణన

రామాపురం : ఈ నెల 27 నుంచి గ్రామాల్లో జరిగే కులగణన కార్యక్రమాన్ని సచివాలయం సిబ్బంది ఇంటింటికి వెళ్లి నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ హైదర్‌వలి అన్నారు. కార్యక్రమంలో కులగణన అధికారిగా తహసీల్దార్.. పర్యవేక్షులుగా పంచాయతీ కార్యదర్శిలు ఉంటారన్నారు. కార్యక్రమానికి సహకరించాలని కోరారు.

నేడు డయల్ యువర్ డీఎం

రాయచోటి అర్బన్ : డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు రాయచోటి ఆర్టీసీ డీఎం ధనుంజయ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల మధ్యలో 99592 25776 నంబరుకు ప్రయాణీకులు ఫోన్ చేసి డిపో పరిధిలో సమస్యలతోపాటు ఆర్టీసీ ఆదాయం పెరిగేందుకు సలహాలు ఇవ్వాలంటూ కోరారు.

27 నుంచి సంకల్ప యాత్ర

రామాపురం : ఈనెల 27 నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో వికసిత్ భారత్ సంకల్పయాత్రను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ హైదర్‌వలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంకల్ప యాత్ర గ్రామాలవారీగా 27న గువ్వలచెరువు, కసిరెడ్డిగారిపల్లె, 28న గోపగుడిపల్లె, సరస్వతిపల్లె, 29న నల్లగుట్టపల్లె, సుద్దమళ్ల, 30న కుమ్మరపల్లె, బండపల్లి, డిసెంబర్ 1న చిట్లూరు, నీలకంఠ్రావుపేట, 2న కల్పనాయినిచెరువు, హసనాపురం 3న నల్లగుట్టపల్లె గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

తరాలుగా ఉన్న దారి సమస్య పరిష్కారం



జేసీబీతో దారిని చదును చేస్తున్న దృశ్యం

సంబేపల్లె : మండల పరిధిలోని గుట్టపల్లి పంచాయతీలో 383 సర్వే నెంబరులో నెలకొన్న దారి సమస్యను తహసీల్దార్ మహేశ్వరీబాయ్, రూరల్ సీఐ తులసీరామ్‌లు పరిష్కరించారు. గ్రామంలో దారి సమస్యపై స్పందనలో ఫిర్యాదు చేయగా గురువారం స్థానికలతో కలిసి అధికారులు సమస్య ఉన్న ప్రాంతానికి చేరుకొని జేసీబీ సహాయంతో దారిని చదును చేశారు. 53 సంవత్సరాలుగా ఉన్న సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామస్తులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

జూదరులు అరెస్టు

పెనగలూరు : మండలంలోని రాజుపాలెం గ్రామ సమీపంలోని పొలాల్లో నలుగురు వ్యక్తులు జూదం ఆడుతుండగా వారిని అదుపులోకి తీసుకున్నామని ఎస్ఐ సుబ్బారెడ్డి తెలిపారు. ముందస్తు సమాచారంతో కంపచెట్లల్లో జూదం ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని వారివద్ద నుంచి రూ. 7820లు నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

మార్పులు, చేర్పులపై దృష్టి పెట్టండి

పెనగలూరు : ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులపై దృష్టి పెట్టాలని తహసీల్దార్ శ్రీధర్ రావు అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను సరిచేయాలన్నారు. కొంతమంది ఓటర్లకు ఇంటినెంబర్లు జీరోగా ఉన్నాయని, అటువంటి వాటిని క్షేత్రస్థాయికి వెళ్లి ఇంటి నెంబరును నమోదు చేయాలన్నారు. ఓటర్ల జాబితాపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ చంద్రమోహన్ రెడ్డి, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

చిన్నమండెం : మండల పరిధిలో వెలసియున్న మల్లూరమ్మ ఆలయ నిర్మాణం కోసం వండాడి గ్రామం కదిరివాండ్లపల్లెకు చెందిన అమెరికాలో ఉంటున్న చింతం వెంకటరామిరెడ్డి రూ.1.50 లక్షల విరాళం గురువారం అందజేశారు. ఆలయ అభివృద్ధికి తమవంతు సాయం అందజేస్తున్నట్లు ఆయన తెలిపి వైఎస్సార్‌సీపీ నాయకుడు కదిరి రంగారెడ్డి చేతులమీదుగా విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు ముసల్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, కాంట్రాక్టర్ సహదేవరెడ్డి పాల్గొన్నారు.

ఉరుసు మత సామరస్యానికి ప్రతీక



చదివింపులను తీసుకువస్తున్న ఎమ్మెల్యేమేడా మల్లికార్జునరెడ్డి, ఎంపీపీలు

నందలూరు (రాజంపేట) : మతసామరస్యానికి ప్రతీకలు ఉరుసు మహోత్సవాలని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. గురువారం నదంలూరు గ్రామ పంచాయతీలో వెలసిన హజరత్ మగ్దుం బాబా 83వ ఉరుసు మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డిలను దర్గా కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ గురువులయ్య ఇంటి నుంచి ఎమ్మెల్యే, ఎంపీపీలు చదివింపులను తలపై ఉంచుకొని దర్గా వరకు వెళ్లి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

రాయచోటి అర్బన్ : అంగన్‌వాడీలలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని ఐసీడీఎస్ పీడీ ధనలక్ష్మి తెలిపారు. గురువారం పట్టణంలోని ఎన్‌జీఓ సభా భవనంలో రాయచోటి, సుండుపల్లె, లక్కిరెడ్డిపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్‌లకు నాడు – నేడు ఫేజ్ – 2 నిధుల వినియోగం, పనుల నిర్వహణ అంశంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 717 అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. రిపేర్లు, నిర్వహణపై అంగన్‌వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్‌లకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు అనుబంధంగా నూతన మరుగు దొడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలను కల్పించడం, కేంద్రానికి నీటి సరఫరా, విద్యుత్ సరఫరా పనులు, పెయింటింగ్ పనుల నిర్వహణను సక్రమంగా చేయించడం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునికీకరణలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్‌లు పాల్పంచుకోవాలంటూ కోరారు. సమావేశంలో జిల్లా నోడల్ అధికారి నాగరాజు, రాయచోటి, సుండుపల్లె, లక్కిరెడ్డిపల్లె ప్రాజెక్టుల సీడీపీఓలు డి.శశికళ, సుగుణ, పద్మావతి,, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

సంబేపల్లె : రాయచోటిలోని సాయి ఇంజనీరింగ్ కాలేజీలో డిసెంబర్ 2వ తేదీ శనివారం నిర్వహించే మెగా జాబ్ మేళాను యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ సభా భవనంలో జాబ్ మేళాకు సంబంధించి మండలంలోని వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి, శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డిల ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాను జరుపుతున్నామన్నారు. ఈ జాబ్ మేళాకు వందకు పైగా కంపెనీలు, పదివేల ఉద్యోగాలు కల్పించబడతాయన్నారు. పదోతరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటీఐ, డిప్లమా, నర్సింగ్, బీటెక్, ఫార్మా చదివిన వారు అర్హులన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహులు, మండల వ్యవసాయ మండలి చైర్మన్ వాసుదేవరెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల పక్షపాతి వైఎస్ జగన్



అర్హులైన ఇమామ్, మౌజన్‌ల జాబితాను వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు అందజేస్తున్న దృశ్యం

రాజంపేట టౌన్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీల పక్షపాతి అని వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్.కరీముల్లా తెలిపారు. రాజంపేట, నందలూరు మండలాల్లోని పలు మసీదులను వక్ఫ్ బోర్డు డైరెక్టర్ సయ్యద్ అమీర్‌తో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కరీముల్లా విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి సూచనల మేరకు ఇంకా గౌరవ వేతనాలు మంజూరు కాని అర్హులైన ఇమామ్, మౌజన్‌లను గుర్తిస్తున్నట్లు తెలిపారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ ముస్లింలకు ఎనలేని మేలు చేస్తున్నారన్నారు. ఏపీఆర్‌డీసీ రాష్ట్ర డైరెక్టర్ జీ.గుల్జార్‌బాషా, జామియా మసీదు ప్రెసిడెంట్ హైదర్‌బాషా ఆధ్వర్యంలో రాజంపేటలో అర్హులైన ఇమామ్, మౌజన్‌ల జాబితాను కరీముల్లాకు అందజేశారు.

విద్యార్థులకు పోషకాహారం తప్పనిసరి

రాయచోటి అర్బన్ : రక్తహీనత నివారణకు విద్యార్థులు పోషకాహారం తీసుకోవడంతోపాటు ఐరన్‌ఫోలిక్ యాసిడ్ మాత్రలు మింగాలని యండపల్లె పీహెచ్‌సీ ఫ్యామిలీ డాక్టర్ పోగ్రాం కో-ఆర్డినేటర్ వై.విశ్వనాథరెడ్డి కోరారు. గురువారం మధ్యాహ్నం మండలంలోని శిబ్యాల గ్రామం అనుంపల్లె, గువ్వల హరిజనవాడ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. విద్యార్థులు పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. ఆకుకూరలు తినే ఆహారంలో కచ్చితంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు అమీర్‌బాషా, బాలాజీ, ఉపాధ్యాయుడు ధనుంజయకుమార్‌తోపాటు వంట ఏజన్సీ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనవరి 14 నుంచి హనుమాన్ చాలీసా పారాయణం

గాలివీడు : జనవరి 14 నుంచి 21వ తేదీ వరకు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం ఉంటుందని పూజ్య శ్రీ కమలానంద భారతి తెలిపారు. మండల కేంద్రంలోని రామాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అయోధ్య రామజన్మభూమిలో జరగబోయే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా టీటీడీ ఆధ్వర్యంలో తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణి వద్ద పారాయణ కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం ఆయన అనుగ్రహ భాషణాన్ని భక్తులకు అందించారు. మండల ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీటీడీ నుండి అందిస్తున్న పుస్తక ప్రసాదం హనుమాన్ చాలీసా, శ్రీ వెంకటేశ్వర స్వామి, ఆంజనేయస్వామి లాకెట్‌ని పొందారు. కార్యక్రమంలో వెంకటేష్, కిరణ్, రాజ్‌కుమార్, బ్రాహ్మానందరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

స్కూటర్‌ను ఢీ కొన్న కారు

రాయచోటి టౌన్ : పట్టణంలోని రాయచోటి – మదనపల్లె రోడ్డు మార్గంలోని రాయుడు కాలనీలో సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్టులకు గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు గోర్లముదివేడు నుంచి రాయచోటికి స్కూటర్‌పై రాజశేఖర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డిలు వస్తుండగా మార్గమధ్యలోని రాయుడు కాలనీ సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఢీ కొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపారు.

వరద బాధితులను ఆదుకోవాలి

రాజంపేట రూరల్ : చెయ్యేరు వరద బాధితుల బాధలు వర్ణనాతీతమని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని ముంపు గ్రామాలైన పులపుత్తూరు, మందపల్లి పంచాయతీలలో గురువారం నాయకులతో కలిసి రవిశంకర్ రెడ్డి పర్యటించి పరామర్శించారు. అదే విధంగా అక్కడ నిర్మిస్తున్న గృహనిర్మాణాలను పరిశీలించారు. బాధితుల బాధలను విన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరద బాధితులను తక్షణమే ఆదుకోవాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. పక్కా గృహాలు నిర్మించి వారికి అండగా నిలవాలన్నారు. లేనిపక్షంలో డిసెంబర్ మొదటి వారం నుంచి ప్రత్యక్ష ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, ముగ్బుల్ బాషా, మహిళా నాయకురాళ్లు తస్లీమ్, లక్ష్మీదేవి, దళిత నాయకుడు వెంకటేష్, ఆర్‌సీపీ నాయకులు ఎం.ప్రసాద్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో రేషన్ పంపిణీ చేయాలి

లక్కిరెడ్డిపల్లె : రేషన్‌షాప్ డీలర్లు సకాలంలో డీడీలు చెల్లించి నిత్యావసర సరుకులు లబ్ధిదారులకు అందజేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఉస్మాన్ బాషా పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బియ్యం, కందిపప్పు, చక్కెర సరుకులకు డీడీలు చెల్లించి తీసుకెళ్లాలన్నారు. సరుకులు 15వ తేదీలోపు లబ్ధిదారులకు అందించాలన్నారు. కార్యక్రమంలో డీటీ రెడ్డన్న, డీలర్లు కృష్ణారెడ్డి, ఓబులేశు, దేవదాసు, రెడ్డయ్య, శివ, మల్లప్ప నాయుడు పాల్గొన్నారు.

సిద్దవటం రేంజ్‌లో కూంబింగ్

సిద్దవటం : సిద్దవటం రేంజ్‌లో గత రెండు రోజులుగా కూంబింగ్ నిర్వహించినట్టు రేంజర్ బి.కళావతి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం ఆమె సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో మాట్లాడుతూ సిద్దవటం, గొల్లపల్లి, రోళ్ళబోడు బీట్లలోని సమస్యాత్మక ప్రదేశాలైన సవర్ల బావి, పాతాల బండ, రాయలచెరువు, మంచి రేవులు, రణం గుంతలు, నరుకుడు బండ, చెంచల చెలిమి, ఉప్పు గుంతలు, ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేశామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఎఫ్ఆర్‌ఓలు రాజశేఖర్‌రెడ్డి, పెంచల్‌రెడ్డి, సాబ్బావి బేస్ క్యాంపు సిబ్బంది, ప్రొటక్షన్ వాచర్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

రాజంపేట రూరల్ : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని డీబీఎస్ పల్లె ప్రాథమిక పాఠశాలలో గురువారం గర్భిణులకు పండ్లు, పాఠశాలల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. స్త్రీ శిశుసంక్షేమశాఖ సీడీపీఓ వై.సుధామణి, సూపర్‌వైజర్ సుబ్బలక్ష్మిల ఆధ్వర్యంలో మానవతా అధ్యక్షుడు లయన్ షేక్ అబ్దుల్లా, చైర్మన్ తుంగాల వెంకటరమణారెడ్డి, డైరెక్టర్ వేణుగోపాల్ నాయుడులు పండ్లు, ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకటసుబ్బయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు మంజుల, శిరీషా, ఐసీడీఎస్ బీపీఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

చిట్వేలి : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినీ సామా సౌందర్య అండర్ – 14 జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి గురువారం తెలియజేశారు. ఈనెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు స్థానిక ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ – 14 బాలికల అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో సౌందర్య రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైందన్నారు. వచ్చేనెలలో రాజంపేటలో జరగబోయే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో సౌందర్య పాల్గొంటుందన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూడండి



మిల్క్ సెంటర్ ప్రారంభంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, నాయకులు

- సర్వసభ్య సమావేశంలో రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి
- పలు ప్రభుత్వ కార్యాలయాలను ప్రారంభించిన మేడా

సిద్దవటం : రానున్న వేసవి కాలన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే ప్రణాళికతో తాగునీటి సమస్య రాకుండా చూడాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం సభ భవనంలో గురువారం ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా సచివాలయం నుంచి ధృవీకరణ పత్రాలను, వైద్య సేవలను ఉచితంగా ప్రజలకు అందించారన్నారు. ఆయన ఇచ్చిన హామీలను ఇప్పటికే 99 శాతం నెరవేర్చారన్నారు. మండలంలో రెవెన్యూ అధికారులు విధి నిర్వహణలో అలసత్వంగా వ్యవహరిస్తున్నారన్నారు. తీరు మార్చుకొని రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు రెవెన్యూ అధికారులు అవకతవకలు చేసి ఉంటే వారిని నిలదీయాలని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీకాంత్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీష్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దీపం లక్ష్మీదేవి, ఎంపీడీఓ జవహర్‌బాబు, తహసీల్దారు లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, మల్లేశ్వరి, ఎంపీటీసీలు సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభం


మండలంలోని పలు గ్రామాల్లో నూతన ప్రభుత్వ భవనాలను గురువారం ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మొదటి పొన్నవోలు గ్రామంలో బల్క్‌మిల్క్ భవనం వద్ద ఎమ్మెల్యేకు రమేష్‌రెడ్డి, విజయమ్మలు గజమాల వేసి స్వాగతం పలికారు. బల్క్‌మిల్క్ భవనాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని, జ్యోతి గ్రామంలో సచివాలయం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ప్రారంభించి, వైఎస్ఆర్‌సీపీ జెండాను జ్యోతి గ్రామంలో ఎగురవేశారు. సిద్దవటంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను రిబ్బన్ కట్ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. అంతేగాకుండా సిద్దవటం ఎంపీడీఓ కార్యాలయంలో రీ మోడలింగ్ చేసిన అదనపు భవనం, సభా భవనాలనూ ఎమ్మెల్యే, ఎంపీపీలు ప్రారంభించారు.

డిసెంబర్ 15 నుంచి ఆడుదాం ఆంధ్ర

రామాపురం : డిసెంబర్ 15 నుంచి జనవరి 26వ తేదీ వరకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ హైదర్‌వలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27 నుంచి అర్హులైన క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకొనే వారు ఆయా గ్రామాల సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని, 15ఏళ్లు పైబడిన బాల బాలికలు, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ తదితర పోటీలు నిర్వహిస్తారన్నారు. నాన్ విభాగంగా యోగా రైట్ క్రీడలు ఉంటాయన్నారు. ఈ క్రీడలు 43 రోజులపాటు ఉంటాయని, వలంటీర్లు ద్వారా ఇంటింటిని సందర్శించి క్రీడకారుల వివరాలను నమోదు చేయాలన్నారు. లేదా క్రీడాకారులే గ్రామ సచివాలయంలో పేర్లు నమోదు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు.

పెనగలూరు : ప్రభుత్వం గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలకు ఈనెల 27వ తేదీ నుంచి ఎంపిక ప్రక్రియ సిబ్బంది చేపట్టాలన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది వారివారి సచివాలయ పరిధిలో వలంటీర్ల సహకారంతో ఏడు ఆటలపోటీలకు సంబంధించి ఎంపిక చేయాలన్నారు. కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్ తదితర పోటీలలో పాల్గొనే వారి పేర్లను నమోదు చేయాలన్నారు. 15 సంవత్సరాల నుంచి పైబడిన వారు ఉత్సాహంగా ఈ ఆటల పోటీలలో పాల్గొనవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వేంకటేశ్వరుడి సన్నిధిలో ప్రభుత్వ విప్



శ్రీవారి సేవలో పాల్గొన్న ప్రభుత్వవిప్ కొరముట్ల

రైల్వేకోడూరు అర్బన్ : పట్టణంలో వెలసిన ప్రసన్న వెంకటేశ్వరస్వామిని గురువారం స్థానిక ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు దర్శించుకున్నారు. శ్రీవారి భక్తులు గండా ప్రభాకర్‌రెడ్డి, ధర్మపత్ని చిట్టెమ్మ స్వామి వారికి స్వర్ణకిరీటాన్ని బహూకరించారు. ఇందులో భాగంగా టీటీడీ వేదపారాయణ పండితులు ఆలయంలో సుదర్శన యాగం నిర్వహించారు. అనంతరం 3 వేల మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులను ఆలయ ధర్మకర్త బండాత్మకూరు సుదర్శన శర్మ సత్కరించారు. అలాగే జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్‌రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, తోట శివసాయి, సిహెచ్.రమేష్, తల్లెం భరత్‌కుమార్‌రెడ్డిలను ఘనంగా సత్కరించారు.

రక్తదానం

రాయచోటి టౌన్ : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణానికి చెందిన గర్భిణీ జరినాకు తమిళనాడులోని వెల్లూరు సీఎంసీలో చికిత్స పొందుతోంది. ఆమెకు అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్‌ను కుటుంబ సభ్యులు సంప్రదించడంతో వెంటనే స్పందించిన మైనుద్దీన్ గురువారం వెల్లూరు సీఎంసీలోని రక్తనిధి కేంద్రానికి వెళ్లి రక్తదానం చేశారు.